# భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న సెలయేర్లు

**వై రామవరం,పెన్ పవర్,జూలై 13:** శనివారం ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని సెలయేర్లు, పిల్ల కాలువలు పొంగి ప్రవహి స్తున్నాయి. ఈనెల 15వ తేదీ నుండి తుఫాన్ ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయగా, ముందుగానే భారీ వర్షాలు కురుస్తున్నాయని స్థానికులు అంటున్నారు. శనివారం ఉదయం నుండి ఎడతెరిపిలేకుండా భారీ వర్షాలు కురుస్తుండడంతో, జనజీవనం స్తంభించింది. మండలంలో ఉన్న పెద్దేరు, కన్నేరు, దుమ్మకొండ కాలువ పొంగి ప్రవహిస్తున్నాయని స్థానికులు అంటున్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# రోగుల ఫిర్యాదుతో మంత్రి నిమ్మల

## రామానాయుడు ఆసుపత్రి తనిఖీ

-వర్షం కురుస్తున్న వార్డులు.. వంద పడకల భవనాలను ఆయన పరిశీలన
-పాత భవనం దుస్థితి. .కొత్త భవనం నాణ్యతా లోపాలపై మంత్రి అసహనం
-ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారంటూ మండిపాటు
-మరమ్మతులు.. త్వరితగతిన కొత్త భవనం పూర్తి చేయాలంటూ ఆదేశం



**పోడూరు, పెన్ పవర్,జులై-13:** పాలకొల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు వార్డుల్లోకి నీరు చేరడం, స్లాబ్ పెచ్చులూడి ప్రమాదంతో ఇబ్బందులు పడుతున్న రోగులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరిని ఆసుపత్రి నుంచి ఖాళీ చేసి వెళ్లిపోవాలని వైద్య సిబ్బంది సూచించడంతో పట్టణంలో అలజడి చెలరేగింది. ఈ క్రమంలో కొందరు రోగులు రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఫిర్యాదు చేశారు. స్పందించిన మంత్రి వర్షం కురుస్తున్న వార్డులు, వంద పడకల ఆసుపత్రిని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డుల్లో స్లాబ్ పెచ్చులూడడం, గదుల్లోకి నీరు చేరడం, తెదేపా ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ. 12.60 కోట్లతో గత ప్రభుత్వంలో చేపట్టిన కొత్తభవన నిర్మాణ పనుల్లో నాణ్యతాలోపం పట్ల ఆయన తీవ్ర అసహనం చెందారు. ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నా పర్యవేక్షణ లోపంపై అధికారులపై మండిపడ్డారు. ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడంపై ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వెంటనే పరిస్థితిని చక్కదిద్దాలని ఆదేశించారు. ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. కార్యక్రమంలో నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, కర్నేని గౌరీ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు

# పాలకొల్లు వంద పడకల కొత్త ఆసుపత్రి

## పనులు త్వరలోనే పూర్తి చేస్తాం: కలెక్టర్

పాత ఆసుపత్రిలో చుక్కనీరు రాకుండా తాత్కాలిక మరమ్మతులకు ఆదేశం

ఇప్పటికే ఆసుపత్రులను క్షేత్రస్థాయిలో సందర్శించి చర్యలకు ఆదేశం

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల పటిష్టతకు కృషి



**పోడూరు, పెన్ పవర్ , జులై 13:** పాలకొల్లు వంద పడకల కొత్త ఆసుపత్రి పనులు త్వరలోనే పూర్తి చేస్తామని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఆకస్మికంగా సందర్శించి పాత ఆసుపత్రిని, వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాత ఆసుపత్రిలో స్లాబ్ పెచ్చులు ఊడడం, వర్షపునీరు వార్డుల్లోకి చేరడం గమనించారు. చుక్కనీరు రాకుండా తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. వైద్యం అందించడంలో ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. కొత్త ఆసుపత్రి 80 శాతం పూర్తయిందని, గదుల్లో, స్లాబ్పైన వర్షపునీరు నిల్వ ఉండడం గమనించి నెల రోజుల్లో పూర్తి చేసి అప్పగించాలని అధికారులకు సూచించారు. పాలకొల్లు పట్టణానికి అన్ని హంగులతో, పూర్తి సదుపాయాలతో ఆసుపత్రి ప్రారంభోత్సవం చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వైద్యులు రోగులకు 24 గంటలు అందుబాటులో ఉండాలని, ఏ సమయంలో రోగి వచ్చినా చేర్చుకొని వైద్యం అందించాలని సూచించారు తరచూ తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో లోపాలు కనిపించినా, రోగుల నుంచి ఒక్క ఫిర్యాదు వచ్చినా సంబంధిత వైద్యాధికారులను, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఏపీ మెడికల్ కార్పొరేషన్ ఇంజనీర్ల బృందం యస్. ఇ. కె.బలరామిరెడ్డి, ఈఈ బి.వి. గిరి, డిఈ యం.శ్రీనివాసరెడ్డి, ఆసుపత్రి సూపరిండెంటెంట్ - రవికుమార్, డీటీ సి. హెచ్. రవిరాజు, ఆర్.ఐ కె.వరలక్ష్మి, నాయకులు జివి, పెచ్చెట్టిబాబు, కర్నేని గౌరీనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి, ఏలూరు ఎస్పీలుగా

## నయీమ్ ఆస్మీ, ప్రతాప్ కిషోర్





**పశ్చిమ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, జులై 13:** పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల ఎస్పీలను బదిలీ చేసిన వెంటనే నూతన ఎస్పీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పశ్చిమ గోదావరి ఎస్పీ అజిత్ వేజెండ్ల, ఏలూరు ఎస్పీ మేరీ ప్రశాంతి బదిలీ చేస్తూ వారి స్థానంలో నూతన ఎస్పీలను నియమించింది. ఈ మేరకు పశ్చిమగో దావరి ఎస్పీ గా ఆద్నాన్ నయీమ్ ఆస్మీ, ఏలూరు ఎస్పీగా కే ప్రతాప్ శివ కిషోర్ ను నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# ముంపుకు గురవుతున్న పంట పొలాలు



- పొంగిపొర్లుతున్న కోరంగి కెనాల్
- రెండు చోట్ల కాల్వకు భారీ గండ్లు
- పేరుకుపోయిన గుర్రపు డెక్క
- పొలాలను పరిశీలించిన మంత్రి
- రైతాంగం నష్టపోకుండా అధికారులకు
- మంత్రి సుభాష్ ఆదేశాలు

**కాజులూరు, పెన్ పవర్, జూలై 13:** కాజులూరు మండలపరిధిలోని శీల, కొత్త మంజేరు గ్రామాల పరిధిలోని కోరంగి కెనాల్ కాల్వ గట్లు పొంగిపొర్లుతున్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలు, ముంపు కారణంగా జగన్నాధగిరి -మంజేరు ప్రధాన కాల్వలో ఏళ్ల తరబడి పూడికతీయ్యకపోవడంతో కెనాల్ పొడవునా దట్టమైన గుర్రపుడెక్క అలుముకుంది. దీంతో పైనుంచివచ్చేనీరు దిగువకుపోయే మార్గంలేక కోరంగి కెనల్ రెండోవైపున భారీ గండ్లు పడటంతో రైతులంతా స్వచ్ఛందంగా గండ్లు పూడ్చుకున్నారు. ఇంకా నీరు గట్టపైనుండి నీరు పొర్లడంతో తాడిచెట్లు దంగలు కొంతమేర అడ్డుపెట్టారు. ఈ విషయం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి చేరింది. దీంతో శనివారం మధ్యాహ్నం మంత్రి ముంపుకు గురవుతున్న పంటపొలాలను పరిశీలించేందుకు వెళ్లారు. జగన్నాధగిరి,చేదువాడ,శీల మంజేరు పొలాలను చూసుకుంటూ కాల్వగట్టు రెండు వైపులా మంత్రి పరిశీలించారు. శీల గ్రామంలోని నల్లమిల్లి వీర్రాఘవల రెడ్డి పొలం సమీపంలో ఒక గండి పడగా, గవల్ల సూర్యరావు పొలంవద్ద మరో భారీ గండిపడింది. కాల్వగట్టుకు పడిన రెండు గండ్లు రైతులే తాత్కాలికంగా మట్టితో వేసుకోవడం జరిగిందని మంత్రికి వివరించారు. అయినా ఏ క్షణంలో ఎక్కడ గండి కొడుతుందో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ పొలాలన కాపాడుకునేందుకు కంటిమీద కునుకు లేకుండా రాత్రి పగలు కాలువ గట్టుమీదే కునుకు చేయాల్సి వస్తుందని మంత్రి వద్ద స్థానిక రైతులు తమ బాధను వ్యక్తం చేశారు. ఎప్పుడు వరదలు వచ్చిన మా రైతాంగానికి ఈ కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరదలొస్తే గట్టు కొట్టుకుపోతాదని నీటిపారుదలశాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నంచుకున్నా పట్టించుకోలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కాలువ గట్టు పనులు పూర్తిచేయాలని నాటి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ దృష్టికి రైతులంతా తీసుకెళ్లగా ,ఆయన కూడా వచ్చి కాల్వగట్టును పరిశీలించి , పనులు పూర్తిచేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రతిపాదనలు అలాగే మిగిలిపోయాయన్నారు. ఇప్పటికే కొంతమంది రైతులు వెదజల్లు వేయగా, మరికొంత మంది రైతులు నాట్లు వేయడం జరిగిందని మంత్రికి రైతులు వివరించారు. మరో రెండు రోజులు వాతావరణం ఇలాగే ఉంటే మరలా నాట్లు వేసుకోవడం తప్ప మేము చేసేదేమీలేదని రైతులు పేర్కొన్నారు. అలాగే పై ఆయకట్టు నీరు దిగేందుకు మంజేరువద్ద లాకులు సరిగా లేవని మంత్రికి గుర్తుచేశారు. లాకులు కూడా సరిగా ఉంటే కొంత నీరు దిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాలువపై లస్కర్లు కూడ సరిగా ఉండటంలేదన్నారు. తమ సమస్య పరిష్కారానికి మార్గం చూపాలని ఇరిగేషన్ అధికారులను ఎన్ని సార్లు అడిగినా పనులు చేయించేందుకు నిధులు కొరత ఉందంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. కాల్వలో పూడిక తీయాలన్నా,చెత్త తొలగించాలన్న నీటిపారుదాలశాఖలో నిధులు నిండుకున్నాయనే సమాధానం తప్ప రైతులు మొర వినే అధికారులు ఎక్కడ సార్ అంటూ మంత్రిని ప్రశ్నించారు. రైతుల పట్ల నీటిపారుదలశాఖ అధికారులు


-4లో

# వర్షాలు నేపథ్యంలో

## అప్రమత్తంగా ఉండండి

**అన్ని మండలాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయండి**

**జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్**



**గంగవరం/ పాడేరు, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్,జూలై 13:** జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధికారులు,సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ తన సూచనలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనుకోని సంఘటనలు సంభవిస్తే కలెక్టర్ కార్యాలయమునకు తెలియజేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు.

# విషతుల్యమైన నీరు తాగడంతో బెంగాల్ కూలీలకు అస్వస్థత

**కరప, పెన్ , పవర్, జూలై 13:** బతుకు తెరువుకోసం రాష్ట్రంకాని రాష్ట్రానికి వచ్చిన వెస్ట్ బెంగాల్ కూలీలు పనిచేస్తూ అస్వస్థతకు గురయ్యారు. విషతుల్యమైన నీరు తాగడంతో వాంతులవ్వగా 12 మంది బెంగాల్ కూలీలు కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. బెంగాల్కు చెందిన కూలీలు షేక్ సలీం, ఆజీద్, నియోరుద్దీన్, అమనుల్లా, ఫారూక్, కలిపటీ ముండ్, ఫ్రాడాస్, సాంతూల్, ఫైజప్, అన్వర్, సలుద్దీన్, మీనుదీన్ చికిత్సపొందుతున్నారు. వీరిలో ఇద్దరికి ఎక్కువగా వాంతులు ఎక్కువగా అవుతున్నాయని, ఎవరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. కరప ఎస్ఐఐ టి. రామకృష్ణ తెలిపిన కథనం మేరకు కరప మండలం యండమూరు శివారు వడ్డిపాలెంలో జంపన కిరణ్ రాజు మరో ఇద్దరు యజమానులకు చెందిన రొయ్యల చెరువులవద్ద పనిచేసేందుకు వెస్టింగాల్ నుంచి 12 మందికూలీ వచ్చారు. చెరువులవద్దనే ఉంటూ రెండువారాలుగా పనిచేస్తున్నారు. పెద్దడ్రమ్ములలో మంచినీటిని నిల్వచేసుకుని వాటినే తాగడానికి, ఇతర అవసరాలకు వినియోగిస్తుంటారు. ఈనేపథ్యంలో శనివారం ఉదయం కొంతమంది కూలీలు డ్రమ్ములో ఉంచిన నీటిని తాగడంతో వాంతులయ్యాయి. ఇదే విషయాన్ని చెరువులవద్ద పనిచేస్తున్న గుమాస్తా యజమాని కిరణ్ రాజుకు సమాచారం అందించడంతో వెంటనే చెరువులవద్దకు వచ్చారు. గడ్డిమందు కలిపిన డ్రమ్ములోని నీటిని తాగినట్టు కూలీలు తెలిపారు. వాంతులు చేసుకుని, అస్వస్తతకు గురవ్వడంతో వెంటనే కూలీలందరినీ చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గడ్డిమందు కలిపిన నీరు



లేకుండా ఖాళీ డ్రమ్ము ఉంది. డ్రమ్ములో నీరేదని అడిగితే పారపోసి, కడిగేసినట్టు కూలీలు తెలిపారు. చెరువుల యజమాని కిరణ్ రాజు కరప పోలీసు స్టేషన్కు వచ్చి జరిగిన విషయాన్ని తెలిపి, ఫిర్యాదు చేశారు. కరప ఎస్ఐ రామకృష్ణ వెంటనే స్పందించి కిరణ్ రాజును వెంటబెట్టుకుని వడ్డిపాలెం చెరువులవద్దకెళ్లి పరిసరాలను పరిశీలించారు. ఘటనాస్థలంలో సర్ఫ్ తో శుభ్రంచేసిన డ్రమ్ము ఉండటం ఏమిటని ఎస్ఐ ప్రశ్నించారు. బెంగాల్ కూలీలు నెలరోజులు పనిచేయడానికి వచ్చారని, మధ్యలో పనిమానేసి వెళ్లిపోవడానికి ఇటువంటి ఎత్తుగడలు వేస్తుంటారని, గతంలో కాంద్రేగుల చెరువులవద్ద కూడా ఇలాగే జరిగిందని కిరణ్ రాజు ఎస్ఐకు వివరించారు నిజంగా గడ్డిమందుకు తాగారా, విషప్రభావం ఏమైనా ఉందా. లేదోనని వైద్యులతో పరీక్షలు చేయిస్తున్నారు. ఈమేరకు కరప ఎస్ఐ రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ముంపుకు గురవుతున్న పంట పొలాలు



- 3 పేజి తరువాయి

నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక రైతులు మండిపడ్డారు.ప్రస్తుతం మా రైతుల పరిస్థితి గడిగడికి నీటిమీద గండంగా తయారైందని మంత్రికి తెలియజేశారు.రైతుల సమస్యలు తెలుసుకున్న మంత్రి కాలువులో పేరుకుపోయిన గుర్రపుడెక్కను చూసి ఆశ్చర్యపోయారు.గండ్లుపడిన ప్రాంతాలను, మంజేరు లాకులను స్వయంగా మంత్రి పరిశీలించారు. రైతుల బాధలు ఏంటో దగ్గరుండి చూసి,ఆయా గ్రామాల రైతులతో పరిష్కార మార్గాల కోసం చర్చించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి త్వరిత గతిన కోరంగి కెనాల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించాలని అధికారులన ఆదేశించారు.ఎక్కడైతే కాల్వ గట్టుకు గండ్లు పడ్డాయో అక్కడ గండ్లు పూడ్చేందుకు తన సొంతఖర్చులతో గ్రావెల్ వేయిస్తానని మంత్రి సుభాష్ రైతాంగానికి హామీ ఇచ్చారు.ఆ మెటల్ ను సంచులలో వేసి మూటలగా కట్టి గండ్లు పడే ఏరియాల్లో రైతులు తాత్కాలికంగా వేసుకోవాలని సూచించారు.తర్వాత శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని మంత్రి రైతులను ఒప్పించారు. రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన ఇరిగేషన్ అధికారులకు సూచించారు.తక్షణం గర్రపుడెక్కను తొలగించాలని ఇరిగేషన్ జేఈని ఆదేశించారు.మంత్రితోపాటు దేగల సతీష్,కోట తాతబ్బాయి, పెంకే అప్పారావు, శీల సర్పంచ్ కోమలి వెంకటరమణ, మంజేరు అబ్బు, రైతులు నల్లమిల్లి వీర్రాఘవల రెడ్డి, నల్లమిల్లి రామారెడ్డి,పెంకే శ్రీను, కోమలి సురేష్,అధికారులు తదితరులు ఉన్నారు.

# త్యాగరాజు కళ్యాణమండపంకు మంత్రి శంకుస్థాపన





- భూమిపూజకు మంత్రి సుభాష్,ఎంపీ బోస్ హాజరు

**కాజులూరు,పెన్‌పవర్,జూలై13:**నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం పట్టణంలో త్యాగరాజు నగర్ లో త్యాగరాజు కళ్యాణమండపం కు శనివారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ,రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ శంకుస్థాపన చేశారు. త్యాగరాజు కళ్యాణ మండపం పనులు పూర్తిచేసేందుకు ముందుగా మంత్రి భూమిపూజ చేశారు, అనంతరం బోస్ కొబ్బరికాయ కొట్టారు. అలాగే మేయర్ గాధం శెట్టి శ్రీదేవి కొబ్బరకాయ కొట్టి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్బంగా మంత్రి సుభాష్,ఎంపీ బోస్ కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం కమిటీ సభ్యులు మంత్రి సుభాష్,ఎంపీ బోస్, మేయర్ ,పోలిశెట్టి తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టీడీపీ,జనసేన నాయకులతోపాటు,వైసీపీ నాయకులు పిల్లి సూర్యప్రకాష్,పోలిశెట్టి చంద్రశేఖర్, గరికిపాటి సూర్యనారాయణ, కంచుమర్తి బాబూరావు,గాధంశెట్టి శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల సర్వజన వైద్యశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**నంద్యాల ,పెన్‌పవర్,జూలై13:**నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని పలు వార్డులను కలియతిరిగి రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలిస్తూ వైద్యాధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ.. వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో పాటు అత్యవసరమైన మందులను కూడా సరఫరా చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

యంసిహెచ్ బ్లాక్ లో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కరించాల్సిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హాస్పిటల్ లోని పలు వార్డులను తనిఖీ చేస్తూ సంబంధిత విభాగాల డాక్టర్లను అడిగి సమస్యలపై ఆరా తీశారు. తన స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలపై నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ డాక్టర్లకు సూచించారు. ఆక్సిజన్ సప్లై, ఓపీలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, కూర్చునే ప్రదేశాలు, కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఎంసిహెచ్ బ్లాకు, క్యాజువాలిటీ, ఔట్ పేషంట్, ఇన్ పేషెంట్, లేబర్ రూమ్, ఎస్ఎన్సియు తదితర విభాగాలను పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మారై, ఎక్సరే, సీటీ స్కాన్ లు రోజుకు ఎన్ని చేస్తారనే విషయంపై ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి తనిఖీలో భాగంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై పేషంట్స్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఆపరేషన్ కు అవసరమైన వైద్య పరికరాలను ఆస్పత్రి అభివృద్ధి నిధి నుండి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ మెడికల్ సూపరిండెంట్ డా.వరప్రసాద్ ను ఆదేశించారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీకి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపాలన్నారు.

జిల్లా నలుమూలల నుండి డాక్టర్లపై ఎంతో నమ్మకంతో వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించి వారిని ఆదుకోవాలని డాక్టర్లకు సూచించారు. ప్రభుత్వ సరోజన వైద్యశాలకు ప్రతిరోజు 1200 నుండి 1400 వరకు పేషెంట్లు రావడం జరుగుతుందని.. తగినంత మేర సౌకర్యాలు లేవని సూపరిండెంట్ కలెక్టర్ కు నివేదించారు. వైద్యుల కొరత తక్కువగా ఉందని కార్డియాలజిస్ట్, సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల కొరత ఉందని కలెక్టర్ కు వివరించారు. ఈ తనిఖీలో డిసిహెచ్ఎస్ డా.జఫరుల్లా, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సెలవు రోజుల్లో పాఠశాలలు నిర్వహిస్తే విడిచిపెట్టం ఏఐఎస్ఎఫ్ .






**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి.జూలై 13:**రెండవ శనివారం పాఠశాలలకు ప్రభుత్వం సెలవు దినం అయినా ప్రభుత్వం నిబంధనలతో మాకు ఎంటి పని అంటు శ్రీకాళహస్తి పట్టణంలోని కొన్ని ప్రవేటు విద్యాసంస్థలు తరగతులు నిర్వహించడం జరుగుతోంది. ఈ విషయం తెలిసిన అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల వద్దకు వెళ్లి విద్యార్థులకు సెలవు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కోగిలి ముని చందు మాట్లాడుతూ

రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను యదేచ్ఛగా అతిక్రమిస్తూ ప్రవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు సెలవు రోజుల్లో కూడా విద్యాసంస్థలను నడిపిస్తూ విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తూ వారి ప్రాణాలు తీసే వరకు తీసుకెళ్తున్నారని అన్నారు. ప్రతి ఒక్క ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థికి ఫీజు ఒకే విధంగా కట్టించుకుని ఒకే టీచర్ పాఠం చెబుతూ విద్యార్థులు ఎందుకు పరీక్షల్లో ఫెయిల్ అవుతున్నారు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల నిర్వహకులు సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. అందరి తల్లిదండ్రుల దగ్గర ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి యొక్క ప్రతిభని బట్టి పాస్ అవడం ఫెయిల్ అవడం జరుగుతుంది అంటున్నారు. ప్రతిభ ఆధారంగానే ఫీజులు ఒక్కొక్కరు దగ్గర ఒక్కొక్క లాగా కట్టించుకునే దమ్ము మీకుందా అని ప్రశ్నించారు. ఎందుకు మీ పాఠశాలలో చేరాలి ప్రభుత్వం పాఠశాలలో ఎందుకు చేరకూడదో సమాధానం ఇచ్చి తీరాలి. ప్రతి ఒక్కరిని ఉత్తీర్ణులైయేలా విద్యాబోధనలు చేసి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా సెలవు దినాలలో విద్యార్థులకు మానసిక స్వేచ్ఛని లేకుండా చేస్తున్నటువంటి విద్యా సంస్థల పైన విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినప్పటికీ విద్యార్థికి మాత్రం ఎటువంటి స్వేచ్ఛ లేకుండా చేస్తున్నటువంటి విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు అభి,శివ,సతీష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి సుభాష్

- పలువురికి మంత్రి ఆర్థిక సాయం
- రెడ్డి శేషారావు కుటుంబానికి పరామర్శ





**కాజులూరు,పెన్‌పవర్,జూలై13:** అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి గ్రామానికి చెందిన గుత్తుల ప్రకాష్ కుమారుడు గుత్తుల వెంకటసాత్విక్ గత కొద్దిరోజులుగా క్యాన్సర్ వాధితో బాధపడుతున్నాడు.శనివారం ఆకుంటుంబానికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.25వేలు ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఆ బాలుడు వైజాగ్ టాటా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. రామచంద్రపురం 24వ వార్డు కోటిపల్లి జ్యోతి ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తోంది, ఆమెకు భర్త ఆదరణ లేదు.దీంతో మంత్రి రూ.20000 వేలు సాయం ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాక నెల నెలా కొంత సాయం చేసేందుకు మంత్రి భరోసా ఇచ్చారు.తర్లంపూడి కోరంగి కెనాల్ గట్టుపై నివాసం ఉంటున్న ఎరుకుల పరిస్తి ,వారి జీవన విధానం మంత్రి తెలుసుకున్నారు. పొట్టకూటి కోసం గ్రామ గ్రామాన పంటల సీజన్లో రైతులపొలాల్లో ఎలుకలను పట్టడం తమ జీవన వృత్తి అని ,రోజుకు 500 రూపాయలు ఆదాయం వస్తాదని మంత్రికి వివరించారు. దీంతో మంత్రి చలించిపోయారు. అక్కడ ఉన్న మూడు కుటుంబాలకు రూ. 1500 ల చొప్పున నగదు అందజేశారు. అలాగే కాజులూరు మండల పరిధిలోని చేదువాడ గ్రామంలో టీడీపీ నాయకులు రెడ్డి శేషారావు తల్లి మృతి చెందారు.ఆకుటుంబాన్ని మంత్రి పరామర్శించారు.ఇలా మంత్రి ఆపదలో పేదవారు ఎవరున్నా నేనున్నానంటూ పేదల మన్ననలు పొందుతున్నారు.

# చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి: డాక్టర్ మూర్తి



**అమలాపురం రూరల్, పెన్ పవర్, జులై,13:**ప్రస్తుతం వర్షాకాలం కావడం వల్ల చిన్న పిల్లలు కలిగిన తల్లి దండ్రులు అందరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు, రోహిణి హాస్పిటల్ ప్రముఖ వైదులు డా. వి.ఎస్.ఎస్.ఎన్ మూర్తి అన్నారు.

అమలాపురం మండలం ఇందుపల్లి గరువు అంగన్వాడీ కేంద్రంలో మూర్తి చిన్న పిల్లలను పరీక్ష చేసి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ చొల్లంగి శివాలిని అప్పాజీ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం శనివారం జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ మూర్తి మాట్లాడుతూ అమలాపురం చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ప్రతి నెలలో ఒక గ్రామం లో తాను వైద్య శిభిరం నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత

- ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప




**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 13 :** కుష్టు వ్యాధి నివారణ ప్రతీ ఒక్కరి భాద్యతని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఈనెల 18న జాతీయ కుష్టు నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గోడపత్రిక, పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గవరసాన సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, ఎంపీడీవో మాదిరెడ్డి ఉషారాణి, కాండ్రకోట, పులిమేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ శ్రావణి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన బుక్కా సంబరం



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 13 :** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయంలో శనివారం బుక్కా సంబరం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆషాఢమాస జాతర మహోత్సవాల్లో భాగంగా జాతర ప్రారంభమైన రెండవ గురువారం రాత్రి అమ్మవారికి కుంభం వేసి ఆలయాన్ని మూసివేస్తారు. శనివారం ఆలయాన్ని తెరచి సంప్రోక్షణ నిర్వహించిన అనంతరం బుక్కా సంబరం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. గరగ నృత్యాలు, మేళతాళాలతో నిర్వహించిన ఈసంబరంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# వైద్య ఖర్చుల నిమిత్తం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయం




**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 13:**తుంటి ఎముక విరిగి, ఆపరేషన్ జరిగి గత రెండు నెలలుగా మంచానికే పరిమితమయ్యి, మందుల ఖర్చులకు కూడా ఇబ్బంది పడుతున్న తాళ్ళపూడి మండలం, మలకపల్లి గ్రామానికి చెందిన తిరుమల అమ్మాజీ(62)కి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 6 వేలు, మలకపల్లి పి.హెచ్.సి వైద్యురాలు పి.అన్నపూర్ణ 2 వేలు కలిపి మొత్తంగా 8 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షులు అంకెం సురేష్ తెలిపారు. కష్టాలలో, బాధలలో, ఆపదలలో ఉన్నవారిని ఆదుకోవడమే సంస్థ ధ్యేయమని, విద్య, వైద్య ఖర్చులకు సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు. సంస్థ సెక్రటరీ సనపల రాజశేఖర్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటి బొట్టునైనా తుడవడమే సంస్థ ధ్యేయమని, ప్రస్తుత రెండు నెలల సమయం సంస్థకు సభ్యత్వాల నమోదు సమయమని మానవతా వాదులందరూ స్పందించి రూ.600 చెల్లించి సంస్థ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అప్పన వీర హనుమంతరావు, సాయన సుబ్బారావు, గంధం మునేశ్వరరావు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యధోరణి విడనాడాలి






- పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 13 :** అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడి విధులను సక్రమంగా నిర్వర్తించాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీపీ పెంకే సత్యవతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ నిధుల కొరత కారణంగా ఇప్పటివరకు చాలా గ్రామాల్లో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని, ఇకపై అలా జరగడానికి వీలులేదని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజా ప్రతినిధులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఉలిమేశ్వరం గ్రామ సర్పంచ్ ఆకుల వరలక్ష్మి మాట్లాడుతూ తమ గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద గల ప్రభుత్వ శిలాఫలకాలకు పగులగొట్టడం సరికాదని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ విషయంపై తర్వాత చర్చిద్దామని, తొలుత గ్రామాభివృద్ధిపై చర్చించాలన్నారు. పులిమేరు పీఏసీఎస్ అధ్యక్షుడు గోపు నారాయణమూర్తి మాట్లాడుతూ ఏలేరు నీటిని సకాలంలో విడుదలచేయలేదని, రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో లేవని అధికారులు దీనిపై వివరణ ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఏలేరు నీటిని పూర్తి స్థాయిలో విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విత్తనాలు, ఎరువులపై వ్యవసాయాధికారులు వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని కట్టమూరు, పులిమేరు, కాండ్రకోట, పెద్దాపురంలలో విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు. కాండ్రకోట ఎంపీటీసీ జాగు వీరభద్రరావు మాట్లాడుతూ కాండ్రకోట మీదుగా కాకినాడ - తామరాడ ఆర్టీసీ బస్సు సర్వీస్ ను పునరుద్ధరించాలని కోరగా త్వరలోనే ఆర్టీసీ సర్వీస్ పునరుద్ధరణకు చర్యలు చేపడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చెయ్యాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులను మరింత మెరుగుపర్చి ప్రజారోగ్యం పట్ల మరింత శ్రద్ధ కనపర్చాలన్నారు. అనంతరం పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గవరసాన సూరిబాబు, ఎంపీడీవో మాదిరెడ్డి ఉషారాణి, తహసీల్దార్ శేరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీడీపీవో జి. ఉషారాణి, ఏపీఎం సూర్యన్నారాయణ. సర్పంచ్ లు కనపర్తి సీమదొర. మొయిళ్ళ కృష్ణమూర్తి, తుమ్మల నాని, మాకిరెడ్డి శ్రీనివాస్, కురిమెళ్ళ లోవరాజు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ఉద్యోగులకు జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రం విడుదల పట్ల యుటిఎఫ్ ఖండన....






**అమలాపురం టౌన్ పెన్ పవర్ జూలై 13:**సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షగా ఉంటే దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తానని చెప్పిన పోరాటాలు ఫలితంగా తాత్కాలికంగా జీవోను విడుదల చేయలేదని,ఇప్పుడు బ్యాక్ డేట్ తో జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయటం దుర్మార్గమని యుటిఎఫ్ తీవ్రంగా ఖండించింది. 2023 అక్టోబర్ నుంచి సిపిఎస్ ఉద్యోగులందరినీ జిపిఎస్ లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయటం ఉద్యోగ ఉపాధ్యాయులు మోసపుచ్చుటమేనని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ రాజ పత్రాన్ని రద్దు చేయాలని, తక్షణం పాత పెన్షన్ ని పునరుద్ధరించడానికి కోసం చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం టి వి ఏ ఎస్ సుబ్బారావు డిమాండ్ చేశారు. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ని తక్షణం అమలు చేసి 2003 డిఎస్సీ ద్వారా ఆపాయింట్ అయిన ఉపాధ్యాయులందరినీ తిరిగి పాత పెన్షన్ లోకి పునరుద్ధరించడానికి కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు గడియార స్తంభం సెంటర్ నందు గెజిట్ కాపీలను దగ్ధం చేయడం జరిగింది. జీవో లను మంటల్లో వేసి దహనం చేయడం జరిగింది. వెంటనే జిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు బేతినిడి శ్రీనివాసరావు,కోశాధికారి కేశవరావు,జిల్లా కార్యదర్శిలు జి వి రమణ,పీ మురుగేశ్వరరావు,కే శ్రీనివాస్, అడబాల కాశి,చంద్రకళ, విరత్నం,బి.ఎన్. వెంకటేశ్వరరావు,బి శ్రీనివాసరావు,జి ఎన్ ప్రసాద్ మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కారణంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**వై రామవరం, పెన్ పవర్, జూలై 13 :**భారీ వర్షాల కారణంగాజిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో బాపన్న దొర తెలిపారు. కంట్రోల్ రూమ్ లో జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్ విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ఈ నెంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు అని ఎంపీడీవో తెలిపారు. టైపిస్ట్,7981887554, జూనియర్ అసిస్టెంట్ 9440588637, ఈవో( పి ఆర్ అండ్ ఆర్ డి)9849848138,ఎంపీడీవో9441153621 ఫోన్ నెంబర్లకు కాల్ చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలు ఎవరు కాలువలు దగ్గరకు వెళ్ళొద్దని పాత పడిన ఇండ్లలో ఉండకూడదని, చెట్ల దగ్గర ఉండకూడదని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది ఆయా హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలన్నారు. భారీ వర్షాలు కారణంగా విద్యుత్తు నిలిచిపోయే పరిస్థితిలు ఉన్నాయని,వాటర్ అనవసరంగా వాడకుండా ఉండాలన్నారు. రహదారులపై చెట్లు పడినచో పంచాయతీ సిబ్బంది సహకారంతో తొలగించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు శానిటేషన్ పనులు, ఏ విధమైన సంఘటనలు జరగకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఏదైనా అత్యవసరం పరిస్థితులు ఏర్పడినప్పుడు కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేయాలని సూచించారు.

# క్రీస్తు బోధలు అనుసరణీయం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 13:**క్రీస్తు బోధలు అనుసరణీయమని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. క్రీస్తు మార్గంలో ఎవరు ప్రయాణిస్తారో వారికి ఆయన ఆశీస్సులు ఉంటాయని చెప్పారు. శనివారం తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట పంచాయతీ గొల్లగూడెం గ్రామంలో కరుణ రక్షణ ప్రార్థనా సన్నిధిలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. మంచి చేయాలనుకునే వారు దేవుడు ఉన్నాడని నమ్మాలన్నారు. హిందువులు భగవద్గీత, ముస్లింలు కురాన్, విశ్వాసులు బైబిల్ ను ఆశ్రయిస్తే ఎవరూ తప్పులు చేయరన్నారు. భగవంతుని సన్నిధిలో జ్ఞానులుగా తయారు కావడానికి మందిరాలు నిర్మిస్తామన్నారు. కొంతమంది దాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు తెలిపారు. బైబిల్ ను ఆశ్రయించి జ్ఞానులుగా తయారు కావాలని సూచించారు. బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులుగా గెలుపొందాలని ఉపవాసం ఉండి ఎంతగానో ప్రార్థించామని దైవజనులు వెల్లడించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి దైవజనులు ప్రార్థన చేసి ఆశీర్వచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీస్తు మందిరం నిర్వాహకులు ఎలియాజర్, కరుణ, రాజేష్, గుండుబోగుల సురేష్, ఏపూరి సత్యనారాయణ, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



అధ్యక్షుడిగా దెందులూరి ప్రసాద్

**కొత్తపేట పెన్ పవర్ జూలై13:**కొత్తపేట శ్రీ గాయత్రి పరమేశ్వర బ్రాహ్మణ సంఘ కళ్యాణ మండపము లో శనివారం బ్రాహ్మణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసమావేశానికి కీర్తి వేంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దెందులూరి జగదీశ్వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా అజ్జరపు సుబ్బారావు,కోశాధికారిగా కీర్తి వీరవెంకట సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులుగా వేమవరపు రామకృష్ణ, సహాయకార్యదర్శిగా చావలి సుబ్బరాయ శాస్త్రి, కార్యవర్గసభ్యులుగా కందుకూరి మూరళీధర్, సత్యవాడ సందీప్, ఆచంట విద్యాసాగర్, పట్టమట్ట రవి, కడియాల వీరవెంకట సత్యనారాయణ రావు, తణికెళ్ళ శాస్త్రి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్ష కార్యదర్శులు కీర్తి వేంకటేశ్వరరావు, ముసునూరి వేంకటేశ్వరరావు, పూర్వ కోశాధికారి కాకరపర్తి బంగారుబాబు, వేమవరపు మురళి, అయ్యగారి కృష్ణ, కొంపెల్ల శర్మ, నడిమింటి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ





**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 13 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు ఇరవై ఐదు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 2,56,900, అన్నదాన విరాళాల ద్వారా రూ.52,361, కేశ ఖండన ద్వారా రూ.6,600, తులాభారం ద్వారా రూ. 250, లడ్డు ప్రసాదం ద్వారా రూ.30,060, మొత్తం రూ. 3,56,171 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహొర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు ఆరు వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేపు రంపచోడవరంలో "మీకోసం"



- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**గంగవరం /పాడేరు,పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్,జూలై13:** ఈ నెల 15వ తేదీ సోమవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు.ప్రతి శుక్రవారం పాడేరులో జరుగుతున్న మీకోసం కార్యక్రమానికి చింతూరు, రంపచోడవరం డివిజన్ల నుండి కూడా ఫిర్యాదుదారులు వస్తున్న నేపథ్యంలో వారికి ఇబ్బంది లేకుండా రంపచోడవరం లోనే ఈ సోమవారం మీకోసం కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులు స్వీకరిస్తామని కలెక్టర్ వివరించారు.ఆయా డివిజన్లోని మండలాల ప్రజలు సోమవారం కలెక్టర్ ను కలిసి ఫిర్యాదులు అందజేయవచ్చని, అందిన ఫిర్యాదులపై తక్షణ పరిష్కార చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు.

## పశ్చిమగోదావరి, ఏలూరు ఎస్పీలు బదిలీ

**పశ్చిమ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, జులై 13:** పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ లు బదిలీ అయ్యారు. ఇంతవరకు పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీగా అజిత్ వేజెండ్ల, ఏలూరు ఎస్పీగా మేరీ ప్రశాంతి పనిచేశారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం వివిధ జిల్లాల చెందిన ఎస్పీలను బదిలీ చేసింది దీనిలో భాగంగా వీరు బదిలీ అయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అజిత్ వేజెండ్లను విశాఖ సిటీ డిప్యూటీ కమిషనర్ 1గా బదిలీ చేశారు. ఏలూరు ఎస్పీగా పని చేసిన మేరీ ప్రశాంతిని డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు పేర్కొన్నారు.

## జిపిఎస్ చట్టం రద్దు చేయాలి-ఏపిటిఎఫ్




**తాళ్లపూడి, పెన్ పవర్, జులై 13:** రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలను నెరవేరుస్తారని అందరూ ఆశగా ఎదురు చూస్తున్న తరుణంలో ప్రభుత్వం జిపిఎస్ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధమవ్వడం సరికాదని ఎపిటీఎఫ్ తీవ్రంగా ఖండించింది. గత ప్రభుత్వం ఉద్యోగుల అభిప్రాయాన్ని పట్టించుకోకుండా ఏకపక్షంగా అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం చేసిందని, జి.పి.ఎస్ విధానం సి.పి.ఎస్ విధానం కంటే దారుణమైనదని తెలిపింది. పదవీ విరమణ తరువాత పి.ఆర్.సి గాని, హెల్త్ కార్డులు గాని వర్తించవని, ఉద్యోగి కట్టిన 10 శాతం గ్రాంటును, ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ కూడా ప్రభుత్వమే తీసుకుంటుందని, 33 సంవత్సరాల సర్వీసు ఉంటేనే 50 శాతం పెన్షన్ వస్తుందని, సర్వీస్ తగ్గితే పెన్షన్ తగ్గుతుందని, ఈ విధంగా అనేక నష్టాలు ఉన్నాయని, ఏ మాత్రం గ్యారంటీ లేని విధానం ఈ జి.పి.ఎస్ విధానం అని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుత ప్రభుత్వం 2023 అక్టోబర్ 20 నుంచే ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయటాన్ని ఏపిటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ విషయం గురించి ప్రభుత్వం స్పష్టత నివ్వాలని, లేనిపక్షంలో ఈ నూతన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మొదటి బహుమతిగా జిపిఎస్ ను ఇచ్చినట్లుగా భావించవలసి ఉంటుందని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నెంబర్ 54 ను రద్దు చేస్తూ ప్రకటన చేయాలని, లేని పక్షంలో గత ప్రభుత్వానికి ఇచ్చినట్లు ఈ ప్రభుత్వానికి కూడా రిటర్న్ గిఫ్ట్ ఇవ్వటానికి ఉద్యోగులు ఇప్పటి నుండే సిద్ధంగా ఉంటారని ఈ ప్రభుత్వం గ్రహించాలని ఏపిటీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు, ప్రధాన కార్యదర్శి పి.సువర్ణ రాజు ఒక ప్రకటనలో తెలియచేశారు.

## భారీ వర్షం ఉప్పొంగుతున్న కొండవాగులు







- కొండ వాగు ఉధృతిలో వ్యక్తిగల్లంతు

**గంగవరం, పెన్ పవర్, జూలై 13:**మండలంలో శనివారం తెల్లవారుజాము నుండి కురుస్తున్న భారీ వర్షాలకు కొండవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మండలంలోని కన్నేరు, పెద్దేరు, పెద్ద కాలువ తదితర కొండవాగులు ఉధృతంగా ప్రవహిస్తూ భయానక వాతావరణం సృష్టిస్తున్నాయి. అటవీ ప్రాంతంలో కురిస్తున్న భారీ వర్షాలకు నెల్లిపూడి గ్రామ శివారులో గల కొండ వాగు ఉధృతంగా ప్రవహిస్తూ బ్రిడ్జిపై నుండి వరద నీరు ప్రవహించింది .ఈ నేపథ్యంలో గోకవరం నుండి గంగవరం వైపు స్కూటీపై ఒక వ్యక్తి బ్రిడ్జి దాటుతుండగా కొండవాగు ఉధృతికి గల్లంతయ్యాడు .ఈ విషయం స్థానికులు గంగవరం పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై రామకృష్ణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జిలాని ఆధ్వర్యంలో గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వాగు ఉధృతికి కొట్టుకుపోయిన స్కూటీ నెంబర్ ఆధారంగా గల్లంతయిన వ్యక్తి మండలంలోని గొరగుమ్మికి చెందిన లోతమోహన్ రావుగా అనుమానిస్తున్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసిన నేతలు



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 13 :** స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను ఆంధ్రప్రదేశ్ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఓబీసీల సమస్యలను కూటమి ప్రభుత్వంలో పరిష్కరించాలన్నారు. కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో గత ప్రభుత్వం అక్రమంగా తీసివేసిన కమ్మరి కుంటలను తిరిగి నిర్మించి వారికి అందజేయాలని దానిపై నిలువరించిన కోర్టు తీర్పును అమలు చేయడానికి సహకరించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి జగ్గంపేట లీగల్ సెల్ కన్వీనర్ వేగి భద్రం, గౌరోజు సత్య బ్రహ్మం, గౌరోజు బాబురావు, గౌరోజు సత్తిబాబు, గౌరోజు శ్రీనివాస్ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా సామర్లకోట టౌన్ టిడిపి ఆధ్వర్యంలో కాకినాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొర్లమండ వీరభద్రరావు, శ్రీవాణి దంపతులు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు అడ్డాల వెంకన్న బాబు, వింటి బాబ్జి, మండే వీరభద్రరావు ఎమ్మెల్యే నెహ్రూను కలిశారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు వల్లేపల్లి శ్రీను మాట్లాడుతూ శుక్రవారం రాజమండ్రి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పడిందన్నారు. అధ్యక్షుడు వల్లేపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, లంక ఆదినారాయణ, కార్యదర్శి బి గణపతి, జాయింట్ సెక్రెటరీ చలంచర్ల కిషోర్, ట్రెజరర్ కంచర్ల సూర్య ప్రకాష్ ఎన్నికైనట్లు ఎమ్మెల్యే నెహ్రూకు తెలిపారు.



## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని వినతి



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 13 :** భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధరించి, పెండింగ్ క్లైమ్ లు విడుదల చేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను శనివారం ఇర్రిపాకలో నియోజకవర్గ భవన నిర్మాణ కార్మికులు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ భవన కార్మికులకు గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని దానికి ప్రతిఫలంగానే జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడంలో భవన నిర్మాణ కార్మికులు పాత్ర కూడా ఉందన్నారు. గత ఐదేళ్ల కాలంలో భవన కార్మికులు ప్రమాద, సాధారణ మరణాలు చెందారని వారికి ఈ బోర్డ్ ద్వారా క్లెయిమ్లు పెట్టుకోవడానికి అవకాశం ఇవ్వాలన్నారు. నిలుపుదల చేసిన పథకాలు పునరుద్ధరించి భవన కార్మికులకు పథకాలు అమలు చేయాలన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈ సమస్య సీఎం దృష్టిలో ఉందని పేపర్ స్టేట్మెంట్ కూడా ఇచ్చారని సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం సీఎం దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ నాయకులు టి. జీవా, గెడ్డం సురేంద్ర, అన్నవరం, అర్జున్ రావు, వి.శుభ్రందాసు, సిహెచ్.బుజ్జి, శ్రీను, కె.కృష్ణార్జున్, శ్రీను, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతే లక్ష్యంగా వద్దిపర్రు గ్రామాన్ని తీర్చిదిద్దుతా: సర్పంచి రాజేంద్రప్రసాద్

**గ్రామస్తులంతా స్వచ్ఛతకు భాగస్వాములు కావాలంటూ పిలుపు**



**పోడూరు, పెన్పవర్, జులై-13:** వద్దిపర్రు గ్రామాన్ని స్వచ్ఛతే లక్ష్యంగా తీర్చిదిద్దుతామని సర్పంచి వడ్లపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం గ్రామంలో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రమే లక్ష్యంగా గ్రామ శివార్లు, రహదారులు, డ్రైయినేజీలు, ఖాళీ స్థలాలను ఉంచుతామన్నారు. గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలంటే చెత్తాచెదారం, వ్యర్థాలను బయట పారవేయరాదన్నారు. అపరిశుభ్ర వాతావరణంతో దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు ప్రబలతాయన్నారు. వ్యక్తిగత శుభ్రతతోపాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో రోగాలను దూరం చేయవచ్చన్నారు. స్వచ్ఛతను పాటిస్తూ ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు విప్పర్తి శారద, పంచాయతీ కార్యదర్శి కె.సుజాత, ఎంఎలొచ్చి అనిత, హెచ్ఎ, వెంకట్రావు, ఆశా కార్యకర్త విజయలక్ష్మి, ఏఎన్ఎం నిర్మల, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పూడిక పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్. జూలై 13 :**పట్టణ పరిధిలోని రామచంద్రుడు పంట కాల్వ లో చేపట్టిన పూడికతీత పనులు త్వరితగతిన చేపట్టాలని మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు.వర్షాకాలం నేపథ్యంలో మండపేట పట్టణ పరిధిలోని గొల్లపుంత కాలనీ రోడ్డులో రామచంద్రుడు కాలువలో చేపట్టిన పూడికతీత పనులను శనివారం శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పరిశీలించారు. త్వరితగతిని పనులు పూర్తిచెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సిద్దిరెడ్డి రామన్న, మాజీ సొసైటీ అధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.


## ధరల నియంత్రణ కూటమి ప్రభుత్వ ధ్యేయం.

## రైతు బజార్ లో చౌక ధరలకు నిత్యావసరాలు లభ్యం.



**మండపేట.పెన్ పవర్.జూలై 13 :**గత ప్రభుత్వ హయం లో నిత్యావసర వస్తువులు ధరలకు కళ్లెం వేయలేకపోయారని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. కూటమి అధికారం లో వచ్చాకా ధరలు నియంత్రణ ధ్యేయం గా పనిచేస్తుందని తెలిపారు.మండపేట గాంధీనగర్ రైతు బజార్ లో చౌక ధరలకు నిత్యావసరాలు లభ్యం అయ్యేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు.ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.అధిక ధరల నియంత్రణలో భాగంగా మండపేట గాంధీనగర్ రైతుబజారులో తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం, కందిపప్పును అందుబాటులో ఉంచామని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధికారులతో కలిసి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కౌంటర్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ మార్కెట్ ధరలకన్నా తక్కువ ధరలకు బియ్యం, కందిపప్పు ప్రజలకు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి, వైస్ చైర్మన్ పిల్లి గణేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, తహసిల్దార్ సురేష్ కుమార్ కమిషనర్ బి రాము, టిడిపి నాయకులు చింతలపూడి సత్తిబాబు తదితర్లు పాల్గొన్నారు.

## మందపల్లి మందేశ్వర స్వామికి ఘనంగా తైలాభిషేకములు





**కొత్తపేట, పెన్ పవర్ జూలై 13:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం తైలాభిషేకములు ఘనంగా జరిగినవి.అధిక సంఖ్యలో భక్తులు తైలాభిషేకములులో పాల్గొన్నారు.తైలాభిషేకములు అనంతరం భక్తులుకు దేవస్థానం వారు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాధం స్వీకరించారు.ఈనేపథ్యంలో ఆలయానికి తైలాభిషేకములుద్వారా 1లక్షా75వేల15వేల రూపాయలు,అన్న ప్రసాదం విరాళాలుగా 51వేలరూపాయలు మొత్తం వెరసి రూ.2లక్షల26వేల15రూపాయలు ఆదాయం వచ్చినదని,భక్తులు కడప వాస్తవ్యులు శ్రీ సాయినాధ సుబ్రహ్మణ్యం శనేశ్వరస్వామివారి అన్నప్రసాద విరాళం నిమిత్తం 5116 రూపాయలు చెల్లించినారని ఆలయ కార్యనిర్వహణాధికారి సహాయ కమిషనర్ కె. విజయ లక్ష్మి, తెలియజేశారు. పాత ఆసుపత్రిని, వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాత ఆసుపత్రిలో స్లాబ్ పెచ్చులు ఊడడం, వర్షపునీరు వార్డుల్లోకి చేరడం గమనించారు. చుక్కనీరు రాకుండా తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. వైద్యం అందించడంలో ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. కొత్త ఆసుపత్రి 80 శాతం పూర్తయిందని, గదుల్లో, స్లాబ్పైన వర్షపునీరు నిల్వ ఉండడం గమనించి నెల రోజుల్లో పూర్తి చేసి అప్పగించాలని అధికారులకు సూచించారు. పాలకొల్లు పట్టణానికి అన్ని హంగులతో, పూర్తి సదుపాయాలతో ఆసుపత్రి ప్రారంభోత్సవం చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వైద్యులు రోగులకు 24 గంటలు అందుబాటులో ఉండాలని, ఏ సమయంలో రోగి వచ్చినా చేర్చుకొని వైద్యం అందించాలని సూచించారు తరచూ తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో లోపాలు కనిపించినా, రోగుల నుంచి ఒక్క ఫిర్యాదు వచ్చినా సంబంధిత వైద్యాధికారులను, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఏపీ మెడికల్ కార్పొరేషన్ ఇంజనీర్ల బృందం యస్. ఇ. కె.బలరామిరెడ్డి, ఈఈ బి.వి. గిరి, డిఈ యం.శ్రీనివాసరెడ్డి, ఆసుపత్రి సూపరిండెంటెంట్ -రవికుమార్, డీటీ సి. హెచ్. రవిరాజు, ఆర్.ఐ కె.వరలక్ష్మి, నాయకులు జివి, పెచ్చెట్టిబాబు, కర్నేని గౌరీనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చైతన్య





**గంగవరం/ చింతూరు/ ఎటపాక ,పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ జులై 13 :**చింతూరు డివిజన్లోని వరద ప్రవాహ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య సూచించారు. శనివారం సాయంకాలం కన్నాయిగూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలు, ఎటపాక మండలంలోని వరదలు ప్రవహించే ప్రాంతాలను ప్రాజెక్ట్ అధికారి ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలతో వరదలపై అవగాహన కల్పించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా చింతూరు ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య మాట్లాడుతూ వరద ముంపునకు గురయ్యే బాధితుల కోసం ఎక్కడికక్కడ సహాయక చర్యలు చేపట్టే విధంగా ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరద ముంపు బాధితుల కోసం సహాయక చర్యల్లో భాగంగా లాంచీలు, కంట్రీ బోట్లు, బియ్యం ఎక్కడికి అక్కడ సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నది ప్రవాహ ప్రాంతంలో ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఏమైనా సమస్యలు ఉన్న ఎడల మా దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. వరద ప్రవాహ ప్రాంతంలోని వృద్ధులకు, గర్భిణీ స్త్రీలను గుర్తించి ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాటు చేయుచున్నాముని ఆయన తెలిపారు. వరదలు ఎక్కువ వచ్చిన యెడల వరద బాధితుల కోసం పునరావాస కేంద్రాలు కూడా సిద్ధం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ అధికారి వెంట తాహసిల్దార్ శేఖర్, ఎంపీడీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జీపీఎస్ గెజిట్ నోటిఫికేషన్ ప్రతులను దగ్ధం చేసిన యుటిఎఫ్

- రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని డిమాండ్




**కాకినాడ.పెన్ పవర్ జులై 13 :**గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేస్తూ అమలు చేయడానికి ప్రయత్నించిన జిపిఎస్ విధానానికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పోరాటానికి పిలుపునిచ్చింది. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శనివారం సాయంత్రం జిపిఎస్ విధానానికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ప్రతులను కాకినాడ జిల్లా యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో కచేరి పేట వద్దగల అంబేడ్కర్ విగ్రహం వద్ద దగ్ధం చేశారు
ఈ సందర్భంగా యుటిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు కె.వి.వి నగేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అనేక సందర్భాలలో ఈ జిపిఎస్ విధానం మీద ఉద్యోగ ఉపాధ్యాయులతో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన విధానాన్ని తీసుకువస్తామని కూటమి నాయకులు చెప్పారని, కానీ ఇప్పుడు ఏకపక్షంగా గత ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధం చేసిన జీపీఎస్ విధానానికి సంబంధించిన గెజిట్ ను విడుదల చేయడం ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ గెజిట్ ను రద్దు చేయాలని , పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులతో చర్చించి అందరికి ఆమోదయోగ్యమైన విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.
యూటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి %+% ప్రభాకర వర్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నెలరోజులలోనే ప్రభుత్వం పై పోరాటం చేయవలసి వస్తుందని అనుకోలేదని, కానీ ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా , జీపీఎస్ విధానం పై ఏ విధమైన సమీక్ష చేయకుండానే గెజిట్ విడుదల చేయడం అత్యంత దుర్మార్గమని, ప్రభుత్వం ఈ జిపిఎస్ విధానంపై వెంటనే ఉద్యోగ సంఘాల తో చర్చించి జిపిఎస్ గెజిట్ ను రద్దు చేసి అందరికీ ఆమోదయోగ్యమైన పాత పెన్షన్ విధానం ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఓపిఎస్ పునరుద్ధరణ చేసేవరకు యూటిఎఫ్ పోరాటం కొనసాగిస్తుందన్నారు.యూటీఎఫ్
సామర్లకోట మండల శాఖ అధ్యక్షురాలు ఎంబిఎస్ దేవి మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఉద్యోగులకు ఇబ్బందికరమైన సీపీఎస్ విధానం పై కూలంకషంగా చర్చించి, ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన విధానం తీసుకువస్తామని పలు సందర్భాలలో చెప్పారని గమనించాలన్నారు. కానీ జి పి ఎస్ అమలుకు ఏకపక్షంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం అన్యాయమన్నారు.జిపిఎస్ గెజిట్ రద్దు చేయాలని,ఓపిఎస్ పునరుద్ధరించాలని అప్పటివరకు పోరాటం కొనసాగుతుందన్నారు.
ఈ కార్యక్రమం లో యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.వి సాయిరాం, సహాధ్యక్షులు వివి రమణ ,జిల్లా మహిళా సహాధ్యక్షులు బి. నాగమణి, జిల్లా కార్యదర్శులు టి.సీతా రామయ్య,కె. పెద్దిరాజు, ఆడిట్ కమిటీ మెంబర్ పి.రాజబాబు లతో పాటు శీలం శ్రీనివాస్, వి. ఉమామహేశ్వరరావు, ఈశ్వరరావు, వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శ



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 13 :** జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ శనివారం పలువురిని పరామర్శించారు. జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన మొగిలి గంగారావు ఇటీవలే స్వర్గస్తులవ్వడంతో వారి కుటుంబాన్ని, ఒక్కపాటి రాజు తల్లి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని, గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన ప్రగడరెడ్డి వీరబాబు తండ్రి బాబురావు స్వర్గస్తులవడంతో వారి కుటుంబాన్ని రమేష్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట రామవరం ఎంపీటీసీ దొడ్డ శ్రీను, మొగిలి గంగాధర్, బాపన్న దొర, గోకేడ ప్రసాద్, కాయల మణికంఠ, రేవూరు శ్రీనివాస్, బచ్చుల రాజు, సూరంపాలెం బాలు, కుంచె కోటి, నల్లల శివ ఉన్నారు.

# కాకినాడలో జరగనున్న రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాథలాన్ క్రీడలు -డాక్టర్ చప్పిడి



**కాకినాడ.పెన్ పవర్ జులై 13 :**కాకినాడ డి ఎస్ ఏ క్రీడ మైదానం నందు జూలై 16 17 తేదీలలో 8వ రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాథలాన్ క్రీడలు జరగనున్నాయని మోడరన్ పెంటాథలాన్ రాష్ట్ర అధ్యక్షులు డా. చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ క్రీడలు రెండు విభాగాలలో అనగా ట్రయాతలాన్ (రన్నింగ్,లేజర్ గన్ షూటింగ్, స్విమ్మింగ్), బయాతలాన్ (రన్నింగ్, స్విమ్మింగ్ )గా జరుగుతాయని, అలాగే ఇందులో అండర్ 9 నుండి అన్ని వయసుల వారు పాల్గొనేలా నిర్వహించడం జరుగుతుందని అలాగే జూనియర్, సీనియర్ మరియు ఓపెన్ కేటగిరీ విభాగాల్లో ఈ క్రీడలు జరుగుతాయని అన్నారు.అలాగే ఈ క్రీడల్లో అర్హత సాధించిన వారు ఆగస్టు 14 నుండి 18 వరకు ఉత్తరాఖండ్లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు.ఆసక్తి గలవారు 9848411027, 9490896851,9030978888 నంబర్లను సంపాదించవలసిందిగా తెలిపారు.

## శ్రేష్ట’లో ఆలిండియా ర్యాంకు.



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 13:**శ్రేష్ట స్కీమ్ పోటీ పరీక్షల్లో తమ గ్రామానికి చెందిన విద్యార్థిని ఆలిండియా ర్యాంకు సాధించారని ఆలమూరు మండలంలోని సంధిపూడి గ్రామ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు శనివారం తెలియజేస్తూ అభినందించారు. గ్రామంలో నేల చిట్టిబాబు సునీత దంపతుల కుమార్తె సుజాత జాస్మిన్ స్థానిక సిద్ధార్థ విద్యాసంస్థలలో ఎనిమిదో తరగతి పూర్తి చేసి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విద్యార్థిని స్వతహాగా ఆన్లైన్ లో అప్లైచేసి 310 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈమెకు పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో ఉన్న మోసెస్ జోసెఫ్ సికిలి స్కూల్ నందు 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సిబిఎస్ఈ ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్యను అభ్యసించే అవకాశం లభించిందని వివరించారు. ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన విద్యార్థిని పలువురు ఉపాధ్యాయులతో పాటుగా గ్రామస్తులు అభినందించారు.

# ఎమ్మెల్యే నెహ్రూ పరామర్శ



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 13 :** జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శనివారం పలువురిని పరామర్శించారు. కిర్లంపూడి మండలం వేలంక గ్రామానికి చెందిన గండే రాయుడు ఇటీవల అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. రాయుడిని ఎమ్మెల్యే నెహ్రూ పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశి, గండే చిన్నతమ్మన్న, గండే చిన్న రాజు, ఇంటి చెల్లారావు, గండే రామలక్ష్మణమూర్తి, ఇంటి తమ్మాజీ, గండే జయబాబు ఉన్నారు. అదేవిధంగా గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన ప్రగడరెడ్డి వీరబాబు తండ్రి బాబురావు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన విజ్జపురెడ్డి పెద్ద, కడియాల మణికంఠ, నాతిపం గంగాధర్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబాలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కుంచే రాజా, కుంచే రామకృష్ణ, పోసిన బాబురావు, అల్లం అబ్బు, దేవన వీరబాబు, అల్లం గోవిందు, అల్లం శ్రీను, గల్లా కృష్ణ, కుంచె వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

# అతిసార’ పై అప్రమత్తం

- నీటి నమూనాల సేకరణ
- స్పెషల్ శానిటేషన్ డ్రైవ్
- బాధితుల ఆరోగ్యం పై ఆరా




**కాకినాడ.పెన్ పవర్ జులై 13 :** కాకినాడ దుమ్ములపేట, పర్లోపేట ప్రాంతాల్లో ముగ్గురు అతిసార బారిన పడడంతో నగరపాలక సంస్థ యంత్రాంగం అప్రమత్తమైంది. కార్పొరేషన్ కమిషనర్ జే.వెంకటరావు ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ పృథ్వీ చరణ్ శనివారం జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న బాదితులను పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితి ని ఆరా తీశారు. అతిసార బాదితుల నివాసిత ప్రాంతాల్లో నగర పాలకసంస్థ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఆయా ప్రాంతాలను పరిశుభ్రం చేసి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్ విభాగానికి చెందిన అధికారులు,సిబ్బంది నీటి నమూనాలను పరిశీలించారు.నీటి లోపం లేదని నిర్ధాహరణ కు వచ్చారు. పరిసరాల పరిశుభ్రత,ఆహార లోపం వల్ల వంటి కారణాల పై ఆరా తీస్తున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అతిసార పై ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యం గా ఉండవచ్చునన్నారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రం గా ఉంచుకోవడంతో పాటు కాచి చల్లార్చిన నీరు తాగాలని సూచించారు.


## ఆసరా సొమ్ము అవకతవకలపై డ్వాక్రా మహిళలు ఆందోళన



**కొత్తపేట పెన్ పవర్ జూలై 13:**కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామంలో డ్వాక్రా మహిళల ఆసరా సొమ్మును యానిమేటర్లు కాజేసారంటూ శనివారం డ్వాక్రా మహిళలు ఆందోళనచేశారు. కొన్నిసార్లు వేలిముద్రలు వేయించుకొని నకిలీ అకౌంట్లో డబ్బు జమ చేసుకుంటున్నారని ఆరోపించారు.యానిమేటర్ పద్మ మమ్మల్ని మోసం చేసి పలుసార్లు మా ఆధార్ కార్డులు , జిరాక్సులు తీసుకుని మాచే పలుమార్లు వేలిముద్రలు వేయించుకుని ,ఒకేసారి అన్ని విడతలు సొమ్ము మీ అకౌంట్లో పడతాయని నమ్మబలికి మమ్ములను నట్టేట ముంచిందని బాధితులు బోదిబోమంటున్నారు. ఈ విషయంలో అధికారుల జోక్యం కూడా ఉందని వారు ఆరోపిస్తున్నారు .మూడు గ్రూపులకు చెందిన ఇరవై ఒక్క లక్షలు రూపాయలు దారి మళ్లించారని, వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.వెంటనే మాకు న్యాయం జరిగేలా చేసి మా డబ్బులు మాకు ఇప్పించండని సంబంధించిన అధికారులును డ్వాక్రా మహిళలు కోరారు.

# జడ్పీ చైర్పర్సన్ పద్మశ్రీకు జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన పోడూరు జడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు



**పోడూరు, పెన్ పవర్, జులై-13:** జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీప్రసాద్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోడూరు జడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు ఆ దంపతులకు దుశ్శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనేక పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. రాజకీయపరంగా, ప్రభుత్వపరంగా భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు చేపట్టడంతో ప్రజలకు ప్రయోజనం చేకూరాలని ఆకాంక్షించారు.

## మాజీ ఎమ్మెల్యే చంటిబాబు పరామర్శ



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 13 :** మండలంలోని కాట్రావులపల్లి గ్రామంలో గుడాల శాంతి ప్రసాద్ తండ్రి గుడాల రవీంద్ర కుమార్ మరణించడంతో వారి కుటుంబాన్ని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రవీంద్ర కుమార్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట సర్పంచ్ పిట్టా సుగుణ రావు, జాన్ వెస్లీ, గఫూర్, సూరిమిల్లి రాంబాబు, వైసీపీ కార్యకర్తలు ఉన్నారు.

# పాండిచ్చేరి సీఎంను కలిసిన వీర్రాజు చైదరి



**కాజులూరు,పెన్‌పవర్,జూలై13:**నారా లోకేష్ ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ,టీడీపీ నేత చుండ్రు వీర్రాజు చౌదరి శనివారం పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా చౌదరి ఆయనకు పుష్పగుచ్ఛంఅందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.కొద్దిసేపు ఇరు రాష్ట్రపై ముచ్చటించినట్లు చౌదరి పెన్‌పవర్ ప్రతినిధికి వివరించారు. తిరిగి ఆయన సోమవారం ఉదయం ఆంధ్రాకు వస్తున్నట్లు తెలిపారు. మరో వారంలో సీఎం ను కలిసేందుకు ఆయన అపాయింట్ మెంట్ తీసుకున్నట్లు ఆయన వివరించారు.పాండిచ్చేరి ముఖ్యమంత్రిని కలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.